# బలి

## ''లోకం''

నిండు యౌవనంతో మిసమిసలాడుతోంది 'బాల'. నిండు జాబిల్లిని ధిక్కరించే పూర్ణ వదనం. చెంపకు చారడేసికళ్లు. తీర్చి దిద్దిన నాశిక. విశాల జఘన భారంమీద నాట్యమాడే త్రాచు పాములాటి జడ. ఇంక బాలను వర్ణించడం మన బేలతనమే. మొత్తాన్కి అబల బాల, అందాల బాల.

అవధాని, పూర్ణమ్మలకు లేక లేక కలిగిన సంతానమే ఈబాల. ఈబీద కుటుంబంలో అవతరించిన యీ అందాల భరిణ జీవితం ఎల్లా అస్తమిస్తుందో!

* * *

కాటికి కాళ్లుచాచుకొన్న అరవైఏళ్ల వయోవృద్ధు చేతిలో తన 'బాల'ను పడ నిశ్చయంచేశాడు అవధాని. తనకు కావలసినది తన పదిహేనువందలేగా, 'బాల' భావి జీవితంతో యింక తనకేం? అయ్యో! అవధానీ,...ఇంతకీ వాహర్నడం దేనికి? ధనమూలమిదం జగత్!

* * *

అతనికేం తల్లీ. ఆరోగ్యాన్కి లోటా. ఏభైవేల ఆస్తిపరుడు. ఇంతకన్న మనలాటి బీదలకు మంచి సంబంధం ఎట్లా దొరుకుతుంది తల్లీ? కాస్తవయసు మళ్లిన మాట వాస్తవమే. కాని నీ అదృష్టం బాగుంటే నలుగుర్ని కనుకొని సుఖజీవనం చేయవుటే తల్లీ. నామాట విను'' అని బాలతల్లి పూర్ణమ్మ అమాయకపు బాలను ప్రోత్సహిస్తోంది అరవైయేళ్ల అవతార శాస్త్రిని పెళ్లాడమని.

''అమ్మా, అన్నీ తెలిసిన నువ్వే ఇలా అంటే నేనేంచేస్తా చెప్పూ. నాకు ముక్కుపచ్చలేనా ఆరలేదే. అరవైఏళ్ల వృద్ధుకి నన్ను అంటగట్టచూస్తున్నారే. ఆ కాటికి కాళ్లుచాచుకొన్న ముసలోడు నా కంఠంలో ఆతాళి,.........కడ్తాడు. క్షమించు తల్లీ. పెళ్లి కాకపోతే లేదు. మీాయింటిలో చాకిరీ చేస్తూఉంటా గాని, ఈముసలి పెళ్లి నాకొద్దు.'' అంటూ బాల కంట తడిపెడుతుంటే, ఎక్కడనుండి ఊడిపడ్డాడో అవధాని, ''ఏం నీకీపెళ్లి చాలలేదూ. ఈ దరిద్రుడికి ఇంతకన్న ఉట్టి కట్టుకుకూచున్నాయా సంబంధాలు. కుర్రపిల్లవు నీకేం తెలుసు. అపభ్రంశపు మాటలాడక తిన్నగా నోరుకట్టిపెట్టు'' అని, కండ్లెర్ర చేసేసరిక్కి, అబల బాల కిక్కురుమనకుండా అక్కడ నుండి లేచిపోయింది.

* * *

ఇప్పుడు బాల వోయింటిది. అవతార శాస్త్రి అర్ధాంగి. ఇంకామె బరవు తీరిపో

యింది ఆదరిద్రపు తలిదండ్రులకి. అంతే! ఆమె మనోవ్యధ ఎవరిక్కావాలి?

సెకండ్లు, నిమిషాలు, గంటలు, దినాలు దొర్లిపోతున్నాయి.

ముడతలుపడ్డ మొహంతో, సహం బోసి నవ్వుతో అందాల బాలను ఎగాదిగా చూసి, డాబామీదికి పోయి గుర్రుపెట్టడమేగా ముసలాడిచర్య! కళ్లనీరు కక్కుతూ, బరువెక్కిన హృదయంతో నిండు చంద్రుణ్ణి చూస్తూ, నిరాశతో మేనువాల్చడమే బాల విధి!!

అయ్యో, సంఘమా! ఏరీ యీ సంఘ సంస్కర్తలు, ఈముసలి పెళ్లిళ్లు రూపుమాపరేం!!!

* * *

పెండ్లయి 6 నెల్లుకాలేదు.

ఆరాత్రి.........ఎవరికీ కంటకునుకు లేదు. బాల, ఆమె తలిదండ్రులు అలాకూచున్నారు. 'శాస్త్రి' గుండె జబ్బుతో మూల్గుతున్నాడు. దూరాన్న నక్కల వికృతపు అరపులు. తెల్లవారుఝాము.

"బా...లా..." అతిప్రయాసంగా ఆఖరి పిలుపు. అతి కష్టంగా వూపురితీశాడు

**1. QROSAL ★ క్రోసాల్**

ఉబ్బసము. క్షయ, పడిసెము, దగ్గు, గొంతుకకట్టుట, మొదలగు అన్నివిధములైన దగ్గులకు అమోఘ ఔషధం.

**2. UTERONA ★ యుటిరోనా**

స్త్రీలకు ఏర్పడే సూతకవ్యాధి, కడుపునొప్పి, కడుపులో అవస్థ, గర్భంనిలవకుండావుండుట అకాలబహిష్టు, మొదలైనవ్యాధులనుపోగొట్టి, పుత్రసంతానాన్ని ఇవ్వగల అద్భుత టానిక్.

**3. SONAL ★ సోనాల్**

కత్తికోత, అడుసుపుండ్లు, కురుపులు, కాలడంవల్ల కలిగేపుండ్లు కర్పావి, తట, మొదలగు అన్నివిధములైన చర్మవ్యాధులను నివారించు గొప్పఔషధం.

*Mfg By* :— **BHARATH DRUG HOUSE.**

*Agents* :— T. N C. నాగలింగంపిళ్లై & సన్స్,

మందులషాపు : మధుర.

మద్రాసు సిటీ ఏజంట్లు:—

ఏ. యస్. నాయర్ & కో., సుబ్రహ్మణ్యం లేన్, రత్తన్ బజార్, మద్రాస్:

ఆంధ్ర & నైజాం డొమినియన్లకు ఏజంట్లు:-గారిసన్ కామర్స్, గవర్నర్ పేట, బెజవాడ.

ముసలి శాస్త్రి. అంతే, పంచవాయువులు అనంత విశ్వంలో లీనమయ్యాయి. అంతా గొల్లుమన్నారు.

బా... ల... భ... ర్త... శా... స్త్రి పరలోకగతుడయ్యాడు.

ఇప్పుడింక సిద్ధం సంఘం. శాస్త్రోక్తంగా "బా...ల"కు కేశఖండనమంది. ఆ కఠోర శాసనం విందో లేదో అబల 'బాల' సున్నిత హృదయం అలాగే వూరుకోంది. నేలకొరిగింది 'బాల!

బా...ల...తలిదండ్రులు బావురుమన్నారు.

తోటకావలి స్మశానంలో రెండు చితులనుండీ మంటలు ఆకసాన్నలుముకుంటున్నాయి. సంఘకాళీ! ఈ నరబలితో తృప్తి!

---

రోగి—డాక్టరుగారూ! నా ప్రాణాల్ని కాపాడారు. మీ ఋణం ఎలా తీర్చుకోగలనో అని చూస్తున్నాను.

డాక్టర్—దానికేం? క్రిందటిమారుకంటె మూడు రెట్లు ముందుగా బిల్లు చెల్లిస్తే చాలు.


# అంబాల్ ఆయింట్‌మెంట్

**(AMBAL OINTMENT)**

ఉండగా మీరు మీ చర్మవ్యాధులతో బాధపడనవసరంలేదు.

'అంబాల్ ఆయింట్‌మెంట్' అన్నిరకాల చర్మవ్యాధులకు ఔషధరాజము. గజ్జి, తీట, కోత, కాల్పులను మాన్పును. మొటిమలను శాశ్వతంగా రూపుమాన్పును.

వెల అతిచవక. ప్రతీవారు ఒక్కసీసాను కొనవలెను.

*Manufacturers:*

**THE AMBAL OINTMENT MFG. CO.,**

No. 103, North Masi St. : : MADURA.

***Stocks can be had from our Following Agents:....***

*MADRAS:—* **Mr. A. KADER ALI,**

***68, Malayperumal St.*** : : ***G. T., Madras.***

ఆంధ్రదేశానికి: మెస్సర్స్ ది యునైటెడ్ ట్రేడింగ్ కంపెనీ.

మెయిన్ రోడ్ : : రాజమండ్రి.